క్లుప్తంగా

ఫిల్టర్ బెడ్ పరిశీలన



జనగామ: పట్టణ వాసులకు తాగునీటిని అందించే చీటకోడూరు ఫిల్టర్ బెడ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య పరిశీలించారు. మంగళవారం కమిషనర్ రజితతో కలిసి ఆమె డ్యాంలో నీటి నిల్వలతో పాటు ఫిల్టర్ బెడ్‌లో నీటి నాణ్యతను చూశారు. డీఈ చంద్రమౌళి, ఏఈ మహిపాల్ తదితరులు ఉన్నారు.

కోవిడ్ పేషెంట్‌కు ప్రసూతి



జనగామ: జనగామ చంపక్ హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో సోమవారం రాత్రి ఓ కోవిడ్ పేషెంట్(గర్భిణి)కు ప్రసూతి చేశారు. గర్భిణి డెలివరీ కోసం ఆస్పత్రికి రాగా... ఆమెకు పరీక్షలు చేసిన అనంతరం కోవిడ్ పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారించారు. వెంటనే డాక్టర్లు మసరత్, సంగీత, స్టాఫ్ నర్స్ సంగీత ఆమెకు డెలివరీ చేశారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు తెలిపారు. తల్లి 3 కిలోల బరువుతో ఆరోగ్యంగా ఉన్న కొడుకుకు జన్మనిచ్చిందన్నారు.

ఉపాధిహామీని వినియోగించుకోండి

నర్మెట: రైతులు, కూలీలు ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. మండలంలోని బొమ్మకూర్‌లో చేపడుతున్న పనులను మంగళవారం పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. సురేష్, రాజిరెడ్డి, రమేష్ ఉన్నారు.

పరిహారం అందివ్వాలి

రఘునాథపల్లి: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందివ్వాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సీఐటీయూ మండల జిల్లా నాయకుడు బైరగోని బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, ఎల్లారెడ్డిగూడెం, గబ్బెట, కంచనపల్లి, ఇబ్రహీంపూర్, ఫత్తేషాపూర్, గ్రామాల్లో మంగళవారం సీపీఎం మండల కమిటీ బృందం పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించడంతో పాటు సర్వే నిర్వహించారు. నాగరాజు, ఆంజనేయులు, వారాల రాజు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పాలకుర్తి టౌన్: గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ పోనుగోటి పాపారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో 90 శాతం బూత్ కమిటీలు పూర్తి అయ్యాయని తెలిపారు, అధికార పార్టీ నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, పూసాల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర్‌రావు, రమేష్, శివరాజ్, దుబ్బ రాజశేఖర్, పెద్దగాని రాజు, ఐర్నేని రామారావు, మారం రవి, నిరంజన్‌రెడ్డి, దుంపల సంపత్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజాచార్యుల జయంతి

కొడకండ్ల: మండలంలోని ఏడునూతుల వేణుగోపాలస్వామి ఆలయంలో పాలకుర్తి నియోజకవర్గ శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భగవాన్ రామానుజాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెరుమాండ్ల విశేష ఆరాధన, రామానుజ శతనామాలు, నివేదన వంటి కార్యక్రమాలను చేపట్టారు. నియోజకవర్గ అధ్యక్షుడు కమలాకర్‌స్వామి, జిల్లా కార్యదర్శి రఘునారాయణ, రంగనాథస్వామి, శేషగిరిస్వామి, భార్గవరామ్, శ్రీనివాసస్వామి, సంపత్ పాల్గొన్నారు.

జనగామ రూరల్: రామానుజాచార్యుల జయంతిని పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజం జనగామ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సంతోషి మాత దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు పారునంది శ్రీనివాస శర్మ, వేద పండితుడు యల్లంభట్ల రాఘవశర్మ పూజ క్రతువును నిర్వహించారు. బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి యల్లంభట్ల ప్రసాద్ శర్మ, కోశాధికారి తిరుపతి లక్ష్మీప్రసాద్ శర్మ, అధికార ప్రతినిధి వారణాసి పవన్ శర్మ, సభ్యులు త్రిపురారి నాగరాజు శర్మ, వంగల శశాంక శర్మ, సాంబమూర్తి పాల్గొన్నారు.

పిడుగు పడి గేదె మృతి

బచ్చన్నపేట: మండల కేంద్రంలో పిడుగు పడి పాతూరి బాలకృష్ణారెడ్డి గేదె మంగళవారం మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... రోజూ మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్ద పాడి గేదెను కట్టి వేసి ఇంటికి వచ్చానని, గత రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి గేదె మృతి చెంది ఉన్నదని తెలిపారు. ఈ ఘటనతో రూ. లక్ష నష్టం వాటిల్లినదని బోరున విలపించాడు. నిరుపేద రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు నాయకులు కోరారు.

రోడ్డుకు మోక్షమెప్పుడో..?

- పట్టించుకోని పాలకులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



ముళ్ల చెట్లతో, కంకర తేలిన నర్సింగాపూర్ రోడ్డు

తరిగొప్పుల: తరాలు మారుతున్నా, నాయకులు, పాలకులు మారుతున్నా మండలకేంద్రం పరిధి గ్రామం నర్సింగాపూర్ రోడ్డుకు మోక్షం కలగడం లేదు. మారుమూల గిరిజన తండాలకు సైతం బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న నేటి కాలంలో మండలకేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న నర్సింగాపూర్ గ్రామానికి నేటికీ బీటీ రోడ్డు లేకపోవడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంకర తేలి, గుంతలమయంగా మారిన రోడ్డుపై నిత్యం వెళ్లే వాహనాలకు, నిత్యావసర సరుకుల కోసం మండలకేంద్రానికి వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదని వాపోతున్నారు. మండలకేంద్రం నుండి నర్సింగాపూర్ మీదుగా పోతారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో తమ గ్రామానికి నాయకులు వస్తున్నారే తప్ప, తమ గోడును వినేవారే కరువయ్యారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టితేనే రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజాప్రతినిధులకు, నాయకులను తమ గ్రామానికి రావాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

రోడ్డు వేయాలి..



మా ఊరికి రోడ్డు వేయాలి. ప్రజాప్రతినిధులు ఓట్ల కోసమే మా ఊరికి వస్తున్నారు. మా బాధను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మీ ఊరి రోడ్డు వేసామని అని ఓట్లు అడుగుతారు. గెలిచిన తర్వాత మా ఊరి మొఖాన కన్నెత్తి కూడా చూడరు. మా గోస ఎప్పుడు తీరుతుందో.

- మాచర్ల రాములు, గ్రామస్తుడు

నడుచుకుంటూ బడికి పోతున్నా..



చదువుకోవడానికి మండలకేంద్రానికి రోజు నడుచుకుంటు పోతాను. బీటీ రోడ్డు లేకపోవడంతో బస్సు సౌకర్యం లేదు. మా గ్రామానికి రోడ్డు వేస్తే బస్సులు వస్తాయని మా అమ్మానాన్న చెబుతారు. ఇక్కడ నా చదువు పూర్తి అయ్యేలోపు బీటీ రోడ్డు పడుతుందో లేదో.

- ప్రణీత్ కుమార్

నా బలగం, బలం బీఆర్‌ఎస్ కార్యకర్తలే



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీచైర్మన్ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, నా బలం, బలగం ప్రజలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలేనని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఉన్న స్థలంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతో 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అభివృద్ధికి ఆటకంగా నిలిచిన కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యమన్నారు.

బీజేపీని గద్దె దించడమే బీఆర్‌ఎస్ లక్ష్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అడుగడుగునా అడ్డంకిగా నిలుస్తున్న కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే బీఆర్‌ఎస్ లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరిస్తూ అన్ని వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. తెలంగాణపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీకి రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా సమావేశంలో దూంధాంలో కళాకారులతో ఎమ్మెల్యే రాజయ్య స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొనగిరి ఆరోగ్యం, బొనగిరి రవీందర్, జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజు, ఘన్‌పూర్ సర్పంచ్ సురేష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గణేష్, వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి

నర్మెట: సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి మండలంలో సుమారు 3 వేల ఎకరాలలో వరి, 4 వందల ఎకరాల మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కాగా ,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు , సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల కమిటి సభ్యులు మంగళవారం పంటలు పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు రూ. 50 వేలు నష్టపహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాట క్రాంతి కుమార్, సరాబు మధు, పండ్ల బాల నర్సు, ఇరుగు మహేందర్, యాదయ్య, జయరాం, అశోక్, రవి, నాను, ధూమ, బానోత్ కోటి పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నర్మెట: అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, సర్పంచ్ శంకర్‌నాయక్ కోరారు. మండలంలోని బొమ్మకూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. టీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టిబోయిన రమేష్, రావుల నరేందర్, మల్లేష్, డా. జాన్సిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



జనగామ రూరల్: వెంకిర్యాలలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ రూరల్: అకాల వర్షంతో పూర్తిగా వరి, మామిడి, పంటలు దెబ్బతిన్నాయని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. మండలంలోని వెంకిర్యాలలో వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మాల్లరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, నర్సిరెడ్డి, శేఖర్, క్రాంతి పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, సీపీఎం ఆధ్వర్యంలో గ్రామాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

నష్టపరిహారం అందించాలి

వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల్లో ఆయన పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సౌడ రమేష్, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

'రిజర్వాయర్లలో నీళ్లు నింపే సత్తా లేదు'

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన రిజర్వాయర్లలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి నీళ్లు నింపే సత్తా లేదని చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేసిరెడ్డిపల్లి, భోనకొల్లూర్, లక్ష్మాపూర్, బండనాగారంలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడగళ్ల వర్షానికి వరి పంటలు, మామిడి తోటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని అన్నారు. జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, ఆరేళ్ల భాస్కర్, భాస్కర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మధుసూధన్ రెడ్డి, రాములు, మల్లయ్య, భూమయ్య, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కనుకయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, పర్శరాములు, కృష్ణ, మోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న రమేష్

చిల్పూరు: మే 1వ తేదీన మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో మంగళవారం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సాదం శ్రీనివాస్ అధ్యక్షతన సీపీఎం, సీఐటీయూ, హమాలీ కార్మికులు, ఆటో, తాపీమేస్త్రీ, ఆశ, అంగన్వాడీ, ట్రాక్టర్, పంచాయతీ వర్కర్ల సమావేశం నిర్వహించారు. సంపత్, కుమార్, రవి, సాదం మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

29న సర్వసభ్య సమావేశం

కొడకండ్ల: ఈ నెల 29 (శనివారం) ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేందర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు సకాలంలో హాజరుకావాలని, అలాగే అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో రావాలని కోరారు.

వాడవాడలా ఎగిరిన బీఆర్‌ఎస్ జెండా



పాలకుర్తి: జెండావిష్కరణలో మంత్రి దయాకర్‌రావు



జనగామ: పార్టీ కార్యాలయంలో జెండాను ఎగుర వేస్తున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి



జనగామ: 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం

సాక్షి నెట్‌వర్క్: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా వ్యాప్తంగా మంగళవారం గులాబీ జెండాలను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ సంతపరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కౌన్సిలర్లుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



జనగామ:3వ వార్డులో కౌన్సిలర్ పగిడిపాటి సుధసుగుణాకర్‌రాజు



జనగామ: 26వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య



చిల్పూరు: చిన్నపెండ్యాలలో..



కొడకండ్ల: గిర్నితండాలో జెండా ఆవిష్కరించిన మంత్రి దయాకర్‌రావు



జనగామ: 12వ వార్డులో కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మినాగరాజు



తరిగొప్పుల మండలకేంద్రంలో..



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ)లో.. ఎంపీపీ సుదర్శన్



జనగామ రూరల్: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కళింగరాజు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



రఘునాథపలి: ర్యాలీ తీస్తున్న వైద్యులు

జనగామ రూరల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున సూచించారు. మంగళవారం జనగామలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. డాక్టర్లు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నర్మెట/బచ్చన్నపేట/నర్మెట/కొడకండ్ల/రఘునాథపల్లి/చిల్పూరు: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మనచేతిలోనే ఉందని.. పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన తాగునీరు, శుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి మంగళవారం పలు మండలాల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యాధికారులు రవితేజ, కిషోర్, శ్రీను, కమలహాసన్, ప్రీతి, మల్లయ్య, వేణు, కుల్సుం సుల్తానా, వసుధారాణి, అమృత, దేవేంద్ర, అనిత, రమేష్, రఘుపతి, స్రవంతి, బిక్కునాయక్, ఎల్‌టీ సంజయ్, కమల, లాలు, సుమ, శ్రీలత, మానస, బుచ్చిరెడ్డి,విజయ, ఏఎన్‌ఎంలు సంతోష, మంజుల, రోజా, రాణి, సునీత పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కొనుగోళ్లు చేపట్టక రైతుల ఇబ్బందులు

కొడకండ్ల: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల నాయకులతో కల్సి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తక్షణం ధాన్యం కొనుగోళ్లు చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు రవిందర్, మహేందర్‌రెడ్డి, అంజయ్య, వంశీకృష్ణ,రంగయ్య, భిక్షపతి, రాహుల్, శ్రీనివాస్, రాజు, మనోహర్, ఉప్పలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

చిల్పూరు: గత రెండేళ్ల క్రితం పాపికొండల విహారయాత్రలో బోటు బోల్తా పడిన ఘటనలో మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన గడ్డమీది సునీల్ మృతి చెందాడు. ఆ సమయంలో తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయంగా రూ. 5 లక్షలు ప్రకటించింది. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎంపీపీ సరితబాలరాజుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఆర్‌ఐ శ్రీనివాస్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

చిల్పూరు: మండల కేంద్రంలో మంగళవారం టీడీపీ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకుడు గట్టు ప్రసాద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జ్ గనగోని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తెలియజేశారు. చిల్పూరు, ఘన్‌పూర్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని ఎల్లయ్యగౌడ్, మాదిరెడ్డి ధర్మారెడ్డి పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన



బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే గ్రామస్తులు అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని బండనాగారం, కొడవటూర్, కేసిరెడ్డిపల్లిల్లో పర్యటించి పల్లె ప్రగతి పనులు, గ్రామాలలోని పలు వీధులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు భరత్‌కుమార్, రూపాచైతన్య, అనిల్‌రాజ్ జీపీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో మంగళవారం సెనెర్జియా గ్రూప్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రూపు చైర్మన్ జీడి జాన్ అధ్యక్షత వహించగా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ లక్ష్మణ్, రిటైర్డ్ ఆర్‌ఎస్సై దాసు, అనీల్ రూబెన్, యాకోబు, మహేందర్, రాజయ్య, ఆదామ్, యాకోబు, ఆశాజ్యోతి, ఎలిషారాజ్, అశోక్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రోత్సహించాలి

జఫర్‌గఢ్: అక్షరాలు నేర్చుకునేలా అంగన్‌వాడీ పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.అనిత కోరారు. మండల కేంద్రంలో 4, 7 అంగన్‌వాడీ కేంద్రాల్లో స్కూల్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల రోగ్యం పట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని మీదికొండ-2 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అభివృద్ధి పరిశీల పుస్తకం, సంపూర్ణ అభివృద్ధి ఎలా ఉంది, తల్లిదండ్రుల పాత్రలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ సంధ్యారాణి, సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వదలని వడగళ్ల వాన



బచ్చన్నపేట: వడగళ్లు



రఘునాథపల్లి: తూర్పుగూడెంలో గాలికి ఎగిరిపోయి చెట్టుపై పడిన రేకులు

బచ్చన్నపేట: బచ్చన్నపేట మండలంలోని గ్రామాలను వరుణుడు వదలడం లేదు. వరుసగా మూడు రోజులుగా మండలంలోని ఏదో ఓ గ్రామంలో వడగళ్ల వర్షం కురుస్తూనే ఉంది. మంగళవారం మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డినగర్, కట్కూర్, ఆలింపూర్, ఇటుకాలపల్లి, బండనాగారం, లక్ష్మాపూర్, భోనకొల్లూర్, కేసిరెడ్డిపల్లి గ్రామాల్లో భారీ వడగళ్లు కురిశాయి. భారీ ఈదురుగాలులు వీయడంతో పలు చోట్ల చెట్లు విరిగి రోడ్లకు అడ్డంగా పడ్డాయి. అలాగే కరెంటు లేక గ్రామాలన్నీ అంధకారంలో ఉన్నాయి.

ఈదురు గాలుల బీభత్సం

రఘునాథపల్లి: మండలంలో నాలుగు రోజులుగా వరుసగా వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలకు తీరని నష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రి ఈదురు గాలుల బీభత్సంతో పలు గ్రామాల్లో ఇంటిపై కప్పులు లేచిపోయాయి. తూర్పుగూడెంలో గాదె ప్రశాంత్‌కు చెందిన రేకుల ఇళ్లు గాలిలో లేచి 100 మీటర్ల దూరంలోని వేప చెట్టుపై పడింది. ఈ ఈదురు గాలుల బీభత్సానికి పలు గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి, మండలగూడెం, ఆంధ్రతండాలో వడగండ్లు కురవడంతో వరి పంట అతలాకుతలమైంది. కోతకు వచ్చిన వరి, మామిడి పంటలు ధ్వంసమయ్యాయి.

రాలిన ధాన్యం, మామిడి

లింగాలఘణపురం: మండలంలోని క్లిం, మంథోనిగూడెం, మాణిక్యాపురం, లింగాలఘణపురం గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన వర్షానికి 500 ఎకరాల్లో వరి, 50 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరిగింది. మంగళవారం ఏఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ అంజయ్య రాలిన వరి పంటను పరిశీలించి నివేదికలు అందజేశారు. ఇదిలా ఉండగా 50 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరిగిందని హెచ్‌ఈఓ ధీరజ్ తెలిపారు.